వెన్నెల

రచయిత: కోపల్లి వేంకట రమణరావుగారు

ఇది దైవనిర్మితమగు వెన్నెలా-కాదు. ప్రతినెలా శుక్లపక్షమున పెఱుగునల, కృష్ణపక్షమున తరుగుదలకల వెన్నెలా-కాదు రమణనిర్మితమైన వెన్నెల! నాగరికతావేశమున మగతనము నిరసించి ఆలితనము విడచి విచ్చలవిడిగా తిరిగి మచ్చల దెచ్చుకొను నారీలోకమునకు నీతిదీప్తిని వెదజల్లు వెన్నెల! ముసలితనమున మూడవ పెండ్లాముగ ముక్కుపచ్చలారని ముగుదలను పెండ్లాడి, అనుపిశాచావేశమున ఆరళ్ళుపెట్టి వారి కట్టుత్రాళ్ళు తెంచుకొని కళ్ళయెదుటనే గుట్టుమట్టుగ వ్యభిచరింప, రట్టుజేసిన మొట్టమొదటికే మోసమువచ్చునని బెట్టుగా సంసారము నెట్టుకొనుచు, లోలోపల క్రుంగి కృశించి వృద్ధరాకాసుల కరచేతిలో స్వర్గమును చూపు వెన్నెల!! వ్యభిచారాభిచారమును రూపుమాపు వెన్నెల!! కామాంధకారమున మునిగినవారికి ముక్తిమార్గమును జూపించు సన్నవెన్నెల!!! వేయేల? మాటలో, పాటలో, బాటలో, నీటిలో, గిటుగిటుకు నొడలు మరిపించు వెన్నెల!!! వేంకటరమణముఖాకాశమునుండి ముమ్మరముగ తెలుగుకాంతుల జిమ్ము వెన్నెల!!! ఒకటిన్నర తులముతో నీయింటికి వెలుగుదెచ్చు వెన్నెల!!! వెల రు 1—8—0

అమరజ్యోతి (పలనాటి వెలమవాళ్ళిలి)

రచయిత: కొజ రాధాకృష్ణశాస్త్రి

తెనుగుదేశంలో నేడు వెలసిన పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకములు రెండువేలకు పైబడియున్నా, ఆంధ్రుల ప్రకృతిపౌరుషసాహసాదుల నుత్తేజపఱచి యాంధ్రరక్తమును పెల్లుబికించి, ఆంధ్రతేజమును నల్గడల వెదజల్లు చారిత్రాత్మకనాటకములు వ్రేళ్ళమీద లెక్కపెట్టదగినన్ని కూడా లేవు ఈలోటుంతను సమరజ్యోతిని పల్నాటివాటికలో ననంతజ్యోతిగ వెలిగించిన సుఖ్యాతాంధ్రప్రతిభావిద్యోతమైన అమరజ్యోతి తీర్చింది. ఇందు మలిదేవాదుల తొలిపోటరితనము, నాయకురాలి దర్పము, బాలనాయని ప్రతాపము, బ్రహ్మనాయని శౌర్యము, ఐతాంబ పతిభక్తి, కోడిపందాల కోరంటకము, తెనుగుకత్తుల తళతళలు, రాధాకృష్ణశాస్త్రిగారి పాండితీప్రకర్ష, చారిత్రకపరిశోధన, పద్యగద్యరచనానైపుణి తెలుగునాట నొక దివ్యజ్యోతి వలె తేజరిల్లినది. ప్రాచీనాంధ్రప్రతిభ, పల్నాటివీరుల ఘనములెఱుంగగోరిన యాంధ్రులకిది ముంగొంగుబంగారము. వెల రు 1—8—0

పాండవవిజయము

(ఏడంకముల నాటకము)

గ్రంథకర్త

జొన్నలగడ్డ వేంకటరాధాకృష్ణయ్యగారు

పబ్లిషర్సు:

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

[వెల 1—0—0

పాత్రలవివరము

పురుషులు

కృష్ణుఁడు

ధర్మరాజు	పాండవులు
భీముఁడు	
అర్జునుఁడు	
నకులుఁడు	
సహదేవుఁడు	

అభిమన్యుఁడు—అర్జునుని కుమారుఁడు

భీష్ముఁడు

దుర్యోధనుఁడు—కౌరవరాజేంద్రుఁడు

కర్ణుఁడు—అంగరాజు

ద్రోణాచార్యుఁడు

అశ్వత్థామ—ద్రోణనందనుఁడు

కృపాచార్యుఁడు

శల్యుఁడు—మద్రేశ్వరుఁడు

సైంధవుఁడు

సంజయుఁడు

సుందరకుఁడు—యుద్ధవార్తలను ధర్మజునితోఁ జెప్పిన చారుఁడు.

ఒకమాట

క్రొత్తపద్యముల రచించుటకంటె రసవత్తరములగు భారతములోని పద్యముల నుదహరించుట యుత్తమము అని యెంచి యిట్లొనరించితిని.

గ్రంథకర్త.

శ్రీ

పాండవవిజయము

ప్రథమాంకము

ప్రథమరంగము

[ప్రవేశము : శ్రీకృష్ణార్జునులు]

కృష్ణుడు—

ఉ. అర్జున ! చూచితే మనబలావళి నెల్లఁ గలంచుచున్నవాఁ
డూర్జితశౌర్యసంపదయు నుగ్రభుజాబల వైభవంబు వి
స్ఫూర్జిత విక్రమోద్ధతియుఁ జూపి నదీసుతుఁ డిట్టిచోట నీ
దుర్జయదర్ప విభ్రమము దోఁపఁగఁ జేయక యున్కి యొప్పునే

త్వరపడుము. పాండవ సైన్యంబులు చెల్లాచెదరగునట్లు తీవ్ర నారాచంబులచే నొప్పించుచున్న యాగంగానందనునిపై నమోఘాస్త్రంబులఁ బ్రయోగింపుము అల్లదే చూడు మాతనివంక.

ఉ. శాంతనవుం డనేక బలవంతతతి నుద్భటశౌర్యసాగరు
ద్దాంత పరాక్రమస్ఫురణగాఢ సముజ్జ్వల శాతసాయక
క్రాంతపరీత నిర్మథిత కంపిత పాతితమూర్తిఁ జేసి యు
త్యంతరయంబునం దనరథంబుగతుల్ మెఱయం బ్రదీప్తుఁడై

అర్జు—బావా ! వాసుదేవా ! సైనికుల దోర్గర్వం బఖర్వంబు సేయు నామహాపౌరుషశాలి; అనివార్య తేజోనిధియగు నాపగానందనుని శౌర్యమూర్తిం జూడ కరచరణంబులు కంపించుచున్నవి. రణభూమిం బడియున్న యీసైనికుల మృతకళేబరంబుల కనుంగొన్న కొలఁదిని హృదయము ధైర్యముం గోల్పోవుచున్నయది.

ఆ. సకలబంధుజనులఁ జంపి కౌరవహీన
మైన రాజ్యమహిమ యేనుబడసి
యనఘ! యేమిసుకృత మాచరించినవాఁడ
నగుదు? మనముగోలుపడయ్యె ననికి

కృ—ఆహా! తుదకు మోహము కొట్టిల్లుచున్నది!

ఉ. పాండవసైన్యముల్ గలఁగి పారెడు, సిగ్గరివీరిలోన నొ
క్కండును భీష్మఘోరోర్మిని మగఁటిమి నోపఁగలేఁడ యింద్రపు
త్రుండును జాలనొవ్వఁడిరి తూఁగెడు నిట్టిదియైన నేఁడ తీ
ర్పండె యితండు కౌరవనృపాలు సమస్త మనోరథంబులున్.

అర్జునుఁడు ధైర్యవిహీనుఁడై వెనుకంజవేయుచున్నతఱి సేనాధి కుండరాదు. ఓహో! పాండవసేనలారా! ఇంకసందియంబుడిగి వేవేగ యిండ్లకుంబోయి యుధిష్ఠిరనృపాలుని పట్టాభిషేక ప్రయత్నంబుల నొనరింపుఁడు. మీరెవ్వరును సంగ్రామమొనరింప నక్కఱలేదు. అర్జునా! నీవుకూడ శిబిరంబునకుఁబోవచ్చును. ఓగంగాతనయా, భీష్మాచార్యా! నేటితోడనే నీసంగరరంగప్రతాపమంతయుఁ జల్లారగలదు. ఓసుదర్శనాయుధమా! రమ్ము! సైనికులారా! నాప్రతిన నాకర్ణింపుఁడు.

శా. గంగానందనుఁ గూల్చి ద్రోణుపనిసక్కంజేసి కౌరవ్య వీ
రాంగమ్ముల్ నుఱుమాడి శత్రుబలసైన్యంబెల్ల మాయించి యి
త్తుం గౌంతేయుల కిమ్మహీవలయమున్ దుర్దాంతచంచద్భుజా
సంగస్ఫారిత చక్రవిక్రమకళాసక్రీడ నోన్మాదినై

(రథమునుండి క్రిందికుఱుకును)

భీష్మ—ఓహో! చక్రము ముట్టనని శపథముచేసియు పార్థుండు నిరుత్సాహంబున వెనుకంజవేయుచున్నాఁడని గ్రహించి, సధర్ముండగు నాతని విజయోత్సాహితుం జేయుటకై వాసుదేవుండు

సంగ్రామోన్ముఖుం డగుచున్నాఁడు కృష్ణా! రమ్ము! నీచే
వధ్యుఁడనగు భాగ్యము కలుగుచో నింకనాకుఁ గావలసినదేమి?
రమ్ము! వధింపుము. ధర్మమార్గానువర్తనుండైన యుధిష్ఠిరుని
చతురంభోధిపరీతమైన ధరణీమండలాధినాథుం జేయుము.

కృ—(భీష్మునిపై నురుకఁబోవును)

అర్జు—బావా!

ఉ. కోపము సంహరింపు ముపసంగజ పాండవకోటి కెల్లనుం
దేవపుగాదె నీవిటు లధీరతఁ బూనికిఁ దప్పి సంప్రతి
జ్ఞాపకుఁడైన ధర్మసుతు శౌర్యము ధైర్యము బాహువీర్యమున్
రూపఱిపోవఁ జేసెదె యనురూపమె నీకిది లోకనాయకా.

అదియునుంగాక కేశవా!

చ. ఇటుదగునయ్య కృష్ణ! కటుయిఁపుము సాత్యకిఁ బంపినాఁడ నిం
కటచని తేసి నీదగునహంకృతఁ గౌరవసేనరూపు మా
పుట యావలీలనాకు. ననుఁ బొల్లుగఁ జేయుట నీకుఁ బాడియే
కటకట! నా పరాక్రమము గాసిగఁ జక్రముచేత నంటితే.

కృ—నీపలుకులు ప్రతిజ్ఞారూపములు వీడినవి. అప్పటి నీదృఢప్రతిజ్ఞ
లిప్పుడు నేతిబీరకాయ సామ్యంబున బీరంబులుగాఁ దోచు
చున్నయవి. ఎట్లైనను నేను రణంబు మానువాఁడనుగాను—

అర్జు—బలభద్రసోదరా!

ఉ. కయ్యము సేయనేనని యకల్మషబుద్ధిఁ బ్రతిజ్ఞ సేసి నీ
వియ్యెడఁ దప్పితేని జగమేమనునించుక నీవు పోరులన్
డియ్యుట గప్పి నాపయిఁ గడంగిన భీష్ముని పాటునూతురా
వయ్య! రథంబు మీఁదికిటు లాశ్రితమానసు వీటఁ బుత్తురే.

కృ—(శాంతించి) అర్జునా! శాంతింపుమనుటకు నీకు సిగ్గు కలుగుట
లేదా! గంగానందనుని ప్రతాపాగ్ని కెన్ని వేలమంది పాండవ

పైని కలింధనమా? భీష్ముఁడు వయోవృద్ధుఁడని యుపేక్ష సేయుచుంటివో—లేక పితామహుఁడని యభిమానము చూపుచుంటివో.

అర్జు—బావా! ధనుర్విద్యాకుశలుండగు నాలనికేవీడు కానుగాని, నీవు మాతుపాలుని యుండ కౌరవసేనకు భీష్మాచార్యుండే వం గాని ద్రోణాచార్యుండైనఁ గాని సేనాధ్యక్షులైనను జయము లబ్బుట నిశ్చయముగదా!

కృ—భీష్ముఁడు జీవించియున్నంతవఱకు మీ కపజయము కల్గుట కల్ల. మీరందఱును నేటిరాత్రి యాతని కడకుఁబోయి విజయమునకు గల్గు సాధనంబు నడుగుఁడు. రహస్యముగాఁ బొందు మనమేగి ధర్మరాజు నిందులకుం బురికొల్పుదము.

(కృష్ణార్జునులు నిష్క్రమింతురు)

ద్వితీయ రంగము

భీష్ముని మందిరము

[ప్రవేశము : పాండవులు, కృష్ణుఁడు]

భీష్మ—కుంతీ నందనులారా! కూర్చుండుఁడు కృష్ణా! [illegible] అర్ఘ్యాసనంబు నధిష్ఠింపుము ధర్మజా!

కం॥ ఇచ్చటికి మీ రందఱు
వచ్చినపని యేమి యెఱుఁగవలసిన నడుగుం
డిచ్చెద దుష్కర మైనను
జెచ్చెరఁ దనఁగొని ఘటింపఁ జేసెదఁ బ్రీతిన్.

ధర్మ — శాంతనవా! నీవు కౌరవుల పక్షమునాని కదనమొనరించుచున్నందున మా సైన్యము క్రమక్రమంబుగ క్షీణించుచున్నది.

ఉ. చిచ్చుఱ కన్నుమూసికొని చేత త్రిశూలముడాసి లీలమై
వచ్చిన రుద్రుచందమున ప్రాలెదు వీవనిలోన నోర్వఁగా
వచ్చునె? నిన్ను నెట్టి మగవానికి నీకృప నాశ్రయింపఁగా
వచ్చితి మెవ్విధిన్ గెలువవచ్చు మహాత్మ! యుపాయంగ జెప్పవే.

భీష్మ — కౌంతేయులార!

గీ. ఇట్టి ప్రాసిగ నన్ను మీ రెఱిఁగి యిచటి
కిందఱును వచ్చి యక్కటా యిట్టులడుగ
మీకుఁ బ్రియమైన కార్యంబు మొనకొనంగఁ
గనుట కంటెను సుకృతంబు గలదె నాకు!

పుట్టినప్పుడు లేక నడుమ దైవంబిచ్చిన పురుషత్వంబు కల వాఁడు గాఁ గయ్యంబునేయ నెట్టివాఁడు శిఖండి. అతనిం బురస్కరించుకొని వచ్చి పార్థుండు ఏయు శరంబు లేతున్నఁటికి నను నొప్పించి పడఁగొట్టినచోఁ దక్కుంగల ధార్తరాష్ట్రవీరుల నయించుట సులభసాధ్యంబు. మీకు మేలగును. పోయిరండు.

ధర్మ — కృతార్థుల మైతిమి తాతా! పోయివత్తుము.

(నిష్క్రమణ)

తృతీయ రంగము

[పాండవశిబిరము — ప్రవేశము కృష్ణార్జునులు]

అర్జున — బావా! నీ వింతగా బోధించినను నేనీ కార్యభారముం బూనఁ జాలను. నాకుఁ జాల విచారము కలుగుచున్నది.

ఉ. [illegible]టీ! తీర్చఁడితేని మనుజు [illegible] [illegible] శాంతివిమ్ము[illegible]
ద్రేకోగ్ర [illegible] దలంచను నమ్ము దీక్షా భీమాబు[illegible] శౌర్యశాలివై
యుక్తిఁ దీసినఁ జక్క [illegible] నే [illegible] గాక ధర్మముల
దక్కులు కోర్కెఁ జాలుదునె? ధర్మజ లిమ్మలు క్రూరకర్మతో?

కృ—కిరీటీ! ధనుర్విద్యా కౌశల [illegible] దిగంతవిశ్రాంత యశం
శార్జించినను లోకవ్యవహారము [illegible]జనీతియు నీలో సంపూర్ణం
బుగా మృగ్యంబు సుమీ.

ఉ. క్రూరతకోర్చి [illegible] రోయక [illegible] దుర్మార్గులగువాన్
వైరులఁ జంపి భూప్రజకు వర్ధనము గల్గించి [illegible]
గోరరిఁగాంచు సద్ధర్మ[illegible] రాజధర్మమని
సారముగా బలారికి [illegible] సెప్పుట [illegible]ప్రసిద్ధమే.

మఱియును [illegible]
బున విజృంభించిన సందర్భము. జ్ఞప్తికి తెచ్చుకొనుము

చ. అని మొనసోర్చు భీష్ముఁ [illegible] కోరకు
ల్లను వినియుండఁగా నిటు చలం బెడలంద [illegible]
నన తగు రాజధర్మ [illegible] ప్రాప్తమే
నిను విధివంచె శాంతనవుసం జెగటార్చగ వేడు కిరీటికా.

అర్జు—కృష్ణా! ద్రుపదాత్మజ[illegible] [illegible]మే [illegible] వాదనుని మృతికి
కారణమట కాదా? [illegible] యుద్ధమునఁ జేయుచు ది
వినాశని మాటు[illegible]నుండి [illegible] బాణములఁ బ్రయో
గింతును.

కృష్ణు — వెఱ్ఱివాఁడా!

ఉ. నీ వొకరుండు దక్కఁగ ననింద్యపరాక్రమశాలి భీష్ముఁడున్
జావఁగనేయ నెవ్వఁడును జాలఁడు నిలిచిపన్ని భంగులన్
దైవము చూపుచోఁ గనిబాఁయని యుద్ధమున బాలుఁడేఁగా
ద్రోవఁగవచ్చునే యెటులఁ ద్రోచిన రోవము చేయుచుండుమీ.

రమ్ము, భీష్మాచార్యుండు సంగరమున శస్త్రసన్న్యాసంబు గావింప
వలె. మనకు విజయంబు చేకూరవలె, తెలిసినదా?

(నిష్క్రమణము)

శుభమ్

శ్రీ

పాండవవిజయము

ద్వితీయాంకము

ప్రథమరంగము.

[ప్రవేశము—దుర్యోధనుఁడు, కర్ణుఁడు.]

దుర్యో—అంగరాజా! శాంతనవుఁడు గతించిన కారణమున సేనాపత్య
పదము సంపూర్ణముగా నంతరించినది. ఇంక మన సేనలకు అధి
పతిగా నెవరిని నిర్ణయింపవలెనో తోఁచకున్నది

క. సేనాపతిత్వమున నిం
పూని రిపులఁ బడఁగొట్టఁగ బోనగునటుగ నెవఁడు
సేన యగుఁ గర్ణధారివి
హీనుండగు కలము జలధి నీదఁగ గలదే.
కర్ణా! నీవే యాలోచించి తగ్గానివానిలో నెవ్వని
నిర్ణయింపవలయును.

కర్ణ—గాంధారేయా! ఎవ్వరెట్లని చెప్పఁగలను? నీ సేనాపతిత్వమునకు
సంగరకళాకుశలుఁడు కాఁడె?

సీ. అధిప నీ గురుఁడు ద్రోణుఁడు సేనాపతి
త్వమునకుఁ జాలినవాఁడు గాదె
యెందఱు నృపతిపుత్రులు మీఁద నుండెడి
ఘోర సమరముల దొరలైన వెల్గు

వారిముఖ్యులఁ జేయవచ్చునె యొక్కరుఁ
గ్గ రొన్న మత్సరగ్రస్తబుద్ధి
నన్నులు వివరీక్షాక్షె కలుగనీక గుండు
వారు గావలయు నిప్పుడును ద్రోణుఁ

గీ. ప్రతిభఁ గాంచిన గాత్రీ ధనుర్ధరాఢ్య
విద్యమునకు నాచార్యుండు ద్రోణుండు
విపిధరణ కోవిదుండును నరియాపృధ్వీధి
బలముసు శౌర్యంబును గల్గిన పట్టి మౌని.

దుర్యో — శకుని! ఎవఁడురా అక్కడ?
సేవ — (ప్రవేశించి) దేవా! జయము! జయము!
దుర్యో — శకుని! నీవు పోయి ఇటనే ద్రోణాచార్యుల దోడ్కొనిరమ్ము.

(ద్రోణాచార్యులు ప్రవేశించెదరు)

దుర్యో — ఆచార్యవరేణ్యా! నమస్కారము. ఆసీనులు కండు బుద్ధిమంతులగు
ద్రోణా — దీర్ఘాయుష్మాన్ (కూర్చుండి) సుయోధనా! నన్ను రావించిన
కార్య మెద్దియో యడుగవచ్చునా?
దుర్యో — ఆచార్యా!

ఉ. ప్రాయమునందు శక్తి కౌర్యమునఁ బఖాస్త్రకృతిన్ మహాసీయులైనట్టి
నాయకవందనంబులు భుజాస్త్రమునంబునఁ గార్ష్ణతంత్ర శ్రీ
చేయుత బుద్ధి కర్ణుఁడవు గాని ధరాధికారుఁ మున్ను గాం
గేయుఁడు దాఁ దడు నిల్లిరి నీవుదె నీకు బుద్ధికనుభావమున్

సంగ్రామమునఁ పరమాత్మ మనకుఁ దీనిని నవ్వుకొలిపినది.
నాయకుండు నైన్యము ముఖ్యము. ఉపహారణంబున నీవుఁ
దక్క కౌరవ సేనాధిపత్యంబు వహింప సమర్థులు కావున నాయందు

ద్రోణా—అంగనృపాల! కృపాచార్యుని మహావీరునారా!

ఉ. వేదములుం దదంగములు విం తఁగఁగా నొకఁగొంతనేర్చు ధై
ర్యాదిగుణంబులెందుఁ గలవె నను నింకొకటి వాసిగాఁగ న
త్యాదరవృత్తి మీరఁ విద కూశనముంగొని యూశఁజేసియా
గాదన కియ్యకొంటిఁ దగఁగౌరవనాధునికిన్ ధృతిన్ దీర్చఁగాన్.

మరియు

శా. భవ్యంబైన బలాధిపత్యమునకుం బట్టంబుఁగట్టందు వ
స్త్రావ్యాకీర్ణ గజాదియై యిటులయు సైన్యశ్రేణిఁ బాలించి కౌ
రవ్యోత్సాహముఁ బెంచి మాగో నిన వీరప్రాగమ్ముం గ్రమించి నా
దివ్యాస్త్రంబులఁ బంచి పాండవుల గీర్తిన్ మాపుఁజేయింతుఁ జూపరే.

మరియుఁ గౌరవనాథా! భీష్మాచార్యాది యోధవరులును నాకు భవత్సేనాపతిం జేసి గౌరవించినందులకే నేను పరవశుఁడనై నందభరితాంతఃకరణుండనై యొక వరం బిచ్చుటకు గోరుచున్నాను.

దుర్యో—భారద్వాజా! నీవనుగ్రహించిన నే వరము నేను గోరుచున్నాను కొంకుట భావ్యము గాదు.

కం. వరమిచ్చెదేని గోరెదఁ
బరమహితము ధర్మపుత్రుఁ బ్రాణముతోడన్
సమరమున బట్టి భుజాఢ్యా
కరకొని రావలయు నాకు గాలంబునకున్.

ద్రోణా—సుయోధన!

చ. అకట! యజాతశత్రుఁడను నిప్పులకిప్పుడు నిక్కమయ్యె వా
నికిఁ గురునాథ యిట్టులతనిం దెగఁజూచుటఁ గోరకాడఁ బ
ట్టికొనుట గోరి తివ్విధము చెప్పగమంతయు నిత్తెఱంగు గో
ర్కికిఁ గతమేమి పాండవుల గెల్చెదరన్ నగమింక దలంచితే.

అతనిం బట్టి తెచ్చియిచ్చితినో నేమి సేయుదువు? జయాపేక్షుండవై వనిపించుకొని, రాజ్యమునం దర్ధభాగ మిచ్చెదవా? లేక యాతని నిటకు రావించి, యెల్లరి నిర్దాంతపడ వధింతువా?

దుర్యో—ఆచార్యోత్తమా! నాయుద్దేశము తమ కెఱింగింప కుండ నుండగలనా?

సీ. ఆధర్మసూనుఁ గయ్యంబునఁ జంపినఁ
  గోపించి గాండీవి కురుకులంబు
నణఁచుఁ జుమ్ము మనమాపి నర్జునుం డెవ్వలన
  జంపఁదిమేని, ప్రచండచక్ర
ధారఁ గౌరవకోటి తలలెత్తి రాజ్యంబు
  గోవిందుఁ డీయఁడే కుంతిసుతుల
నా యుధిష్ఠిరుఁ గాచుటకు నొంపక
  తెచ్చి జూదంబాడ తెగఁగొల్పి
గీ. నాగుడ నడచిన నడచిన గడిబి గుఱ్ఱము
తోడ దమ్ములు నజ్ఞాతవాసమున నెల్ల
దోఁచఁగ మానవపతివారి దో హాతిఁ
బెద్దకాల మీనేరదుఁ బృథ్విని

ద్రోణా—దుర్యోధన! నా తలఁపు నుండ్డుము.

చం. నరుఁజేసి సాధ్యనేని విను నాదిదమ్మగ మేనొకండ నే
మరగజాతున ప్రేలిఁగొని చూడగజాలరు వాఁడు లేనిచో
దిరముయి పోరనిచ్చిన యుధిష్ఠిరుద్రౌపది పుట్టినింటి కే
వురు పొఱగంది చూడనప్పుండగున జెడఁబట్టి తెచ్చెదన్.

దుర్యో—ధన్యుఁడనైతిని. ఓరీ సేవకా!

సేవ—దేవా! చిత్తము!

దుర్యో—ధనురాచార్యుండగు ద్రోణాచార్యుని ప్రతినము నెల్లవారిఁ జాటించినట్లు యుయుత్సుని సుశర్మునితోఁ జెప్పుము.

(నిష్క్రమణము) (తెరపడును)

ద్వితీయ రంగము

స్థలము : పాండవ శిబిరము

(ధర్మజ భీమ నకులార్జునులు ప్రవేశింతురు)

ధర్మ—(విచారముతో) పార్థా! ధనురాచార్యుండగు గురుని ప్రతిన వింటివికదా! కర్తవ్యమేమి?

అర్జు—సోదరా! ఎందులకు నిష్కారణంబుగ వంతం జెందెదవు? మహాశూరులము, జగదేకవీరులని మిగుల ఖ్యాతిఁగాంచిన మేమందరము నుండ, నాపదల ప్రతిబాధ్యుండగు ద్వారావతీ నాథుండగు శ్రీకృష్ణుఁడుండ నేమందులకు చింతింతువు. ద్రోణాచార్యా గ్రణుండును నిన్నెట్లు సమయింపఁగలరో చూచెదఁగాక.

చ. అలవిమెఱుంగ కిమ్మెయి సురారిఁ దలంచితిరేని ధార్తరా
ష్ట్రులఁ ద్రిజగంబులుం గొనక నిష్ఫలగాం జయసంభవించెదన్
బలవదరాతి ప్రాంజన విభంజక! నీమది భంగపడ్డనే
యిలశశిలంబు తూలదె? యినుండు నాడిఁ బొంగఁగూలదే.

రమ్ము. అల్లదిగో దిగంతరాళములఁ బ్రతిధ్వనించుచున్నట్లు భేరీ కాహళధ్వనులు మ్రోగుచున్నవి సోదరులారా! రండు వేగముగ నేగి సైన్యంబులఁ బురికొల్పుదము.

ధర్మ—పార్థా! ద్రుపదనందనుఁడు సేనాపతిగ నపూర్వకార్యంబు నన్నెమియుఁ జేయఁజాలఁడు నీవును వాసుదేవుఁడును గలిసి శత్రువుల గర్వమణంచిరండు.

అర్జు—తమయాజ్ఞ ననుసరించి, యిదేపోయి సైనికులఁ జూచి తిరిగి వచ్చెదము.

(అందరు నిష్క్రమింతురు)

శ్రీ

పాండవవిజయము

తృతీయాంకము

ప్రథమరంగము

[ప్రవేశము: పాండవులు, అభిమన్యుఁడు.]

ధర్మ—సోదరులారా, ద్రోణాచార్యులచే సైన్యాధిపత్యము వహించి మూఁడవనాఁ డైనది. అతఁడు దుర్యోధనుని సముఖమున ప్రతిజ్ఞఁ జేసినట్లు నన్ను బంధింపఁ జాలకపోయెను, రణస్థలి నిక్కడఁ జూచిన దానిని మనసేనలఁ జీకాకు పఱచుచున్నాఁడు నేఁడాతఁ డభేద్యంబగు పద్మవ్యూహమును బన్నినాఁడనియు, సమ్యగ్గంభీర మొగంబున నామునిలెట, రక్తమాల్యానులేప నాంబరాభరణ భూషితులైన శకుని కృతవర్మ భూరిశ్రవస్సుల శల్యాదుల నడిపి యుంచినదని యుద్ధభూమినుండి యేతెంచిన చారుఁడొకఁడు తెలిపినాఁడు. ఈచక్రవ్యూహమును భేదించు తెఱఁగు నెఱింగిన శ్రీకృష్ణార్జునులు సంశప్తకగణంబును నిర్జింప నరిగి యుండుటచేత నేమిచేయుటకును దోఁపకున్నది.

భీమ—ఆ చక్రవ్యూహమును భేదింపఁగలవారు మనలో నింకెవ్వరును లేరా?

ధర్మ—లేరేమి! శక్తి కొంచెము తక్కువైనను, సుభద్రానందనుఁ డభిమన్యుఁడు నగుచు మన సౌభద్రుఁడు అర్జునుఁడు కూడ నీచక్రవ్యూహంబుఁ జొచ్చు తెఱంగెఱింగియుండును. (అభిమన్యు నుద్దే

శించి) నాయనా, కిరీటినందన, పార్థుఁడును, దేవకీ నందనుఁ
డును మమ్ము గెలిసేయకుండునట్లు నీవీ మొగ్గరము జీల్చి
కొని పోయి, మాకుఁ బ్రమోదము నొసంగుమా !

అభి—తండ్రీ! నాకావ్యూహంబు చొచ్చు యుపాయము తెలియుం
గాని, యుద్ధాస నుండి విడివడి తిరిగివచ్చు తెఱుంగనే.

ధర్మ—నాయనా ! ఉత్తరామనోవల్లభ !

క. తెరవిఁ గొనినీవు సొచ్చిన
బిరుదన చొచ్చెదము రిపులు పెల్లగిలగ నా
దరమున మాకిది యొఁ తేయు
నురుసట్టి వరంబు దీని నొసగుము పుత్రా !

భీమ—కుమారా ! నూదిమొన మోపు తావు తెఱపి నేర్పించితివేని,
రయంబున నంజసుడించి యుదీయ గదాదండంబు గొని శత్రు
శిరంబులఁ జితుకనియు లోచరింపనా; బాహ్యము నుండి యు రణాస్త్ర
లిపిఁ బ్రాణములకుఁ దెగించి పోరుట తప్ప యుద్ధవ్యూహంబుల
రచించు తెరవులను, భేదించు తెరంగులను నెఱుంగనుగదా !

అభి—తండ్రీ ! నాపలుకు లాలకింపుము.

చ. వినుమిను కీచకాంతక మనంబున ద్రోణుఁడు మెచ్చఁజొచ్చియు
మ్మొనఁగలఁగింపకట్లు కురుముఖ్యుఁడు ధర్మసుతుండు గారవిం
చిన జతనంబు నిష్ఫలము సేయుదు చేసి నయోమహా సుభద్రయున్
దనయునిఁ గాంచి సంతసముఁ దాల్చుట యంతయు రిత్తబుత్తునే.
అదియునుంగాక.

చ. ఇది యొక పిన్నవాఁడజరి యొక్కఁడు మూఁకలఁ గ్రుంగుదోలెడుం
గదుపులవెల్పుగోపకుని కైవడినంచు, జగజ్జనుల్ సుతించఁ జే
సెద విని మామ ప్రీతి విలసిల్లఁగఁ దండ్రియు సంతసిల్ల బె
ట్టిదుఁడగు కౌరవేంద్రుని చిత్త మొచ్చెదు భంగి, చేర్చెదన్.

నకు—నాయనా, అభిమన్యుకుమార, పార్థుఁడు లేఁడని తలంచియే ఆచార్యుండిట్టి మహాయోగవ్యూహమును బన్నియున్నాఁడు. మా కెవ్వరికిని యీవ్యూహమును భేదించు క్రమము తెలియకునికిన్ని సంశయపడవలసివచ్చినది. నాయనా, నిర్వక్రపరాక్రమసంపన్నుండవై రణంబు గెలుంగుదువుగాక, సంగ్రామమర్మజ్ఞత్వంబున మే మెల్లరమును కౌరవుల రూపుమాపుదము. తండ్రీ, నిజయోధోపేతుండవై తిరిగిరమ్ము.

సహ—సుభద్రానందన, సంగరరంగమున యోధానుయోధులగు కౌరవవీరులున్నారు.

తే. బాలుఁడవు నీవు కుంభజప్రముఖ్యులైన శత్రు
వతులు ప్రౌఢులు పెద్దలు బలిమి నీకుఁ
జొచ్చి యెటులఁగి నీచేతఁ జిక్కువారు
గారు [illegible] వారు

తాపసి పద్మవ్యూహభేదనమునకు [illegible] కరుణింగ [illegible] వగలిగి [illegible]

అభి—పితృవ్యులారా! [illegible] గురుతాశీర్వచన [illegible] ప్రభావ [illegible] కృపాచార్య [illegible] శరంబుల వారిని నొప్పించెద. నన్ను దీవించి యంపుఁడు.

ధర్మ—(అభిమన్యుని [illegible]) [illegible] నిశిత [illegible] పరంపర [illegible] శ్రమముగ [illegible] పోయి రమ్ము.

అభి—అట్లే [illegible].

(నిష్క్రమించును.)

అనుబంధము 1

ధర్మ—భీమసహదేవులారా, మీరాదను రణస్థలి కరుగుడు. నాకు నవశ్యముగ నింటనుండ నగత్యము లేదు. పోయి యభిమన్యు కుమారునకు సాయ పడుడు. నేను ద్రౌపది శిబిరంబునకుం జనెద. నెప్పటికప్పుడు పరిచారకుండగు సుందరకునిచే యుద్ధ వార్తలఁ దెలియఁ జేయుచుండుఁడు.

భీమ—(చిత్తము)

ద్వితీయ రంగము

ద్రౌపది—నాథా! నేడు మీ వదనమండలము విషాదనీరదచ్ఛన్నంబై యుండుటకు హేతువేమో యెఱుఁగవచ్చునా?

ధర్మ—పాంచాలీ! నిరంతరము నాచిత్తంబున కొందలపాటు నొసంగుచుం జేయునది యీ మహాసంగ్రామమే యని తెలియవో. నేఁ డీదు నాచార్యుండు పన్నిన వ్యూహభంగమునకై కిరీటి యిచ్చోటలేని కారణమున సుభద్రానందను నాజికిఁ బంపవలసి వచ్చినది. కుమారుని క్షేమసమాచారము నాలింప నాహృదయము తత్తరపడుచున్నది. అదియుంగాక నాచార్యవరేణ్యుడు నన్ను సప్రాణంబుగ బంధించి సుయోధనున కర్పింతునని ప్రతినఁ బూనియున్నాఁడు. అదియును మదీయ ఖేదంబునకుఁ గారణంబై యున్నది.

ద్రౌపది—స్వామీ, దైవానుకూలము మనపై నింకను యనుగ్రహము జనింప కున్నది. ఎన్నిబాధలం బడుచుంటిమి నాథా.

సేవ—(ప్రవేశించి) దేవా! జయము! జయము! సంగ్రామోదంతమును
తెలుప సుందరకుం డేతెంచి యున్నాఁడు.

ధర్మ—వాని సత్వరముగ లోనఁ బ్రవేశపెట్టుము.

సేవ—చిత్తము!

సుంద—(ప్రవేశించి) దేవా! యుధిష్ఠిర మహారాజా! జయము! జయము.

ధర్మ—సుందరకా! సంగ్రామవృత్తాంతము నెఱుఁగ నా చిత్తం బెంతయుఁ
దత్తఱపడుచున్నది. అభిమన్యకుమారుఁ డెట్టిధాటిన రణంబున
మెలంగెనో సవిస్తరంబుగఁ దెలుపుము.

సుంద—దేవా రణరంగంబున నరదంబు మెఱుఁగు మెఱసినట్లు మెఱయుచు
నింద్రతనయనందనుం డనన్యభేద్యంబగు మొగ్గరంబు జొచ్చి, మహా
సముద్రమునం దిరుగు మందరశైలంబువలె గహనంబున
వ్యాప్తంబగు ననలంబు కరణి నవ్వీరుండు వివిధ నారాచంబుల
శత్రువులు గుండెలవియఁ జేయుచు, ధనుష్టంకారంబుల
దిక్కులు పిక్కటిల్లఁ జేయు దేగుల విఱుచుచు, సూతుల విగ
తాసులం జేయుచు నరవీరుల కాయంబులం గుసుమంబులను చీల్చుకు
పఱచుటం జూచి కృపాచార్య కృతవర్మ, శల్య, సౌబల దుస్ససేన
సుయోధనులు కోపావేశంబున సమ్ముఖీభవించి సౌభద్రు
నెదుర్కొనిరి.

ధర—(ఆత్రముతో) పిదప నేమి జరిగినది?

సుంద—ప్రభూ! సుభద్రాతనూభవుండంత రెట్టించిన ధైర్యోత్సాహ
ములతో, ద్రోణాది మహావీరుల శరంబులం దన యమోఘా
స్త్రంబులచే మార్గమధ్యముననే ఖండించుచు, నా యోధవరుల
దేహంబులు తుండెములుగాఁ జేసి, తాను కోదండసింగంబుకరణి,
కర్ణుపయిం దుమికి. క్రూరనారాచములచే నాతనిఁ బ్రుక్కించి, శల్యుని

మూర్ఛాక్రాంతు నొనర్చి, తన్మంగళ సమరోత్సాహన్న శల్యసోదరుని
యమసదనంబునకు నతిథిం గావించి దుర్యోధనుం జూచిన వానివలె
వెలుంగుచు సంగ్రామస్థలిని శ్మశానవాటికం బలె నొనర్చె.

ధర్మ—ఆహా! కుమారుని విజృంభణము గూర్చి వినుకొలంది కాయ
మానంద పులకాంకితమై వెలుగుచున్నది సుందరకా! తరువాత

సుంద—తరువాత నో ప్రభూ! కృపాచార్య కృతవర్మ ద్రోణకర్ణాది
యోధులు చీకాకుపడి తల్లడిల్లి యున్న తమసేనలం జేరం
బిలిచి, రథనేమి గజము ఘీంకారంబులను సైన్యసింహనాదములును
రోదోంతరరౌద్రంబుగా సౌభద్రుని జుట్టుముట్టి రిపుమర్దను కిరీటినం
దనుండు భల్లాంజలిక కణప క్షురప్ర ప్రభృతి బాణంబు
లచే నయ్యరిసేనలం గలగుండు పఱచె. అంత ద్రోణుం
డయ్యారే పార్థసుతుండు ప్రళయకాలరుద్రుని మూర్తిం బోలి
వెలుంగొందుచుండెనని దుశ్శాసనుం డాయనంబున జతదెంచి,
యభిమన్యుకుమారుపై గురియ నిశాతంబగు నస్త్రంబుల వ్రాలింగ
దశరథ లాఘవంబుం జూపించుచు దుశ్శాసనుని విల్లు త్రుంచి
యుతసితో నిట్లనియె.

సీ. అనఘుని ధర్మనందనుని నావళసమ్మతుని నీవు కొల్వఁ బ
ల్కిన ఫలమెంతచేసెనని జలి వని మునుమునె నీవు నిల్చితివా
నిను లఘుచిత్తు గ్రూరు నవినీతు మదాంధుని త్రుంచి నమ్మఁ బెం
చిన గరువంబుఁ జక్రముని జిత్తమెల్లఁ బుణ్యంబుఁ దీర్చెదన్.

ధర్మ—సెబాస్ కుమారా! చక్కఁగాఁ బలికితివి పిదప—

సుంద—చిత్తము నో మహారాజా! సౌభద్రుం డొక యమోఘం బ్రయో
గింప దుశ్శాసనుండు మూర్ఛిల్లె నంత నతని రథచోదకుం
డరదంబు నొండొక చోటికిం దోలుకొని పోయె పిదప నభి

మన్యుకుమారుండు తన్నెదుర్కొన్న యంగరాజును నాతని సహోదరుని తీవ్రనారాచంబుల నొప్పించె. ప్రళయకాలధారాధరశ్రేణినిర్ఘాతచ్ఛటాభీలంబగు బెడిదంపు టంపఱపై పంజాలక కౌరవసైన్యంబు దశదిశలం బరుగులిడం జొచ్చిరి—

ధర్మ—సుందరకా! భీమనకులసహదేవులేమైరి?

సుంద—దేవా! తొల్లి తాము అరణ్యవాసం బొనరించు కాలంబున ద్రౌపదీదేవి కారణంబున భీమునిచే భంగపడి, జయద్రథుండు పరమేశ్వరుం గూర్చి తపం బొనరించె నంత నాత్రిశూలి సైంధవుని గరిష్ఠ తపోనిష్ఠాతిశయంబునకు సంతసించి, వరంబు కోరుకొనుమన్న, నీశ్వరుండా కిరీటిం దక్క తక్కిన నలువురనొక్క దినంబున రణమున నాసంగలుగుదువు గాక యని వరమొసంగె నది యిప్పుడు ఘటిల్లె—

ధర్మ—అక్కటా! మనదురదృష్టవశంబున నాదివసమిప్పుడే ఘటిల్ల వలయునా? తరువాత—.

సుంద—తరువాత నో మహారాజా, స్వసేనం బర్జుననందనుండాక్రమించ మూర్ఛితుండయ్యె నంత రుక్మరథుండను కుమారుని పైం గవిసి మడిసెం. పిదప సుయోధన తనూభవుండగు లక్ష్మణకుమారుండు నిజసహోదరునితో సంగరమున కుపక్రమించె నరనందనుండు వాడి యమ్ములం బ్రయోగించి, లక్ష్మణకుమారుం జంపె. కోపాగ్నిజ్వాలల వెళ్లగ్రక్కుచు దవమారుదిక్కడించిన బృహద్బలుని మగధరాజనందనుడై యశ్వకేతుని మహాసేన సూనుని వధించె, సుయోధనుండు భయవిషాదమగ్నమానసుండై కర్ణుం బురికొలుప నయ్యంగరాజు ద్రోణాచార్యునితో నాలోచించి గాని అర్జునాత్మజుని గెలువలేమని పలికె సప్తమహారథులొక్కుమ్మడిని మనకుమారునిపైం బడిరి.

కం. గురుఁడు శస్త్రంబులఁ గూర్చెను
నరభవనముగఁ గృపుఁడు వంపెసారథి నస్త్రా
నరమతిం దనాయుధుఁ డును
విరథుండును నగుట నూఁట వెరపెదివశిన్.

ధర్మ—అక్కటా! ఎంతకష్టము సంభవించినది! విరథుఁడగు నర్జు
నాత్మజుఁ డేమొనర్చె

నంద—బాలుఁడు బలశయుఁగొని కౌరవయోధులపై గవియ నాచా
ర్యుఁ డభిమన్యునిచేత నున్న బలకను విశిఖబల్లంబున దుత్తునియ
లొనర్చె నవుడు

గీ. శకుని కృతవర్మ కృపకర్ణ శల్యముఖ్యు
లైన యోధులు పెక్కండ్రు రథులదిశల
బొదివి యతని కరంబున బొలుచు చక్ర
మలశి తునియలుగా నేసి రాగ్రహమున.

సుభద్రాతనయుఁ డంత మహార్తిభవించిన రౌద్రంబుపోలె నస్త్ర
స్థాను నెదుర్కొన నతండు పలాయితుఁ డయ్యెనవు డందఱు
నాయుధులై సౌభద్రునిపై బడిరి — ఇంతదనుక నేజూచివచ్చితి
ప్రభూ.

ధర్మ—హాకుమారా! నిన్ను కదనస్థలి కంపి నిక్కుఁగా వంచితుఁ
డనైతిని.

క. బాలుఁడు సుకుమారుఁడు పె
ద్దాలములం జొచ్చి మెదుగఁడవల యని మొంగారఁ
జాలుఁడు చోరుడని వనిచితి
నేలా నన్నానదోస మెరుఁగగ వచ్చుఁగా

ద్రౌపది—నాథా! పర్యవసానము తెలియకుండ వగచుట మంగళ
ప్రదము కాదుగదా.

ధర్మ—సతీమణీ! పర్యవసానమని సంగియుంబెందులకు? పసుగురొక్క—మ్మడి సిరాయుధుఁడగు మామారుం డాఁకినపుడు జరుగున దేమో గ్రహింపఁ జాలమా?

తె. గీ.

ఓ కౌరవయోధులార నిస్సహాయుండై యున్న తరి నభిమన్యుం గూల్చుటేటి ధర్మము?

ధర్మ—హా! అభిమన్యుకుమారా! మమ్ముగ్రవగ విషాదజలధి నిర్మగ్నులఁ గావించితివా?

(మూర్ఛిల్లును)

ద్రౌపది—హా సుభద్రాపుత్రా మా యుదరంబుల దుఃఖాగ్ని రగుల్కొల్పి పరమ పదించితివా తండ్రీ!

ధర్మ—(మూర్ఛనుండి లేచి) హా భువనైకవీర, అయ్యయ్యో, నేనెంత పాపకర్ముఁడను? ఎంత గురదృష్టవంతుఁడను? ఎంత యవివేకిని అక్కటా,

గీ. కొడుకుఁ బోడగాన కర్జునుఁ డడిగెనేని
వానితో నింక నేమనువాఁడ వారికి
నతసిగా రాబు చెలియలికధికదుఃఖ
మేన చేసితి వగవంగ నేమిగలదు?

ఉ. వానవువంత వాసికిని వచ్చినయావదఁ దీర్చఁగాలకే
యానుదిలట్టి బల్విగఅనై నను ద్రేల్మిడి ద్రుంచు నాజిన
వ్యావవి యాత్మజుండు వగజారలచే హతుఁడైన దుర్గతిం
జేసి యులంతఁ జేద్పడఁగ జేసి విధాత్ముని కేమిసెప్పుదున్

అదిగాక—

చ. కొడుకువధించిరన్న గురుకోటిని నెట్టన యుల్గిరాపుమా
పెడునకడంగి, పార్థుఁడెదఁ బేర్చినశోకము నార్పఁజాలునే

వృద్ధమిధనంబు నాకము విభూతియుఁ జేరినయేని నల్లన
వ్యూహ మభిమన్యు నెమ్మొగము వేఁగు చాలును బోలఁజేర్చునే.

అయ్యన్నయ్యా, నేఁడు పార్థుని మొగ మెట్లు చూతును! నాహృదయ మభిమన్యుకుమారునిఁ దలఁచుకొన్నప్పుడెల్ల శతధా వ్రయ్యలగుచున్నదిగదా!

తే. వానిఁ గోల్పడి లోకమ్ము యేఁచబోని
నైతిఁ బోఁగన్నఁ బుత్రశోకాతురత్వ
మున నితాంత వివర్ణతఁ బొందుచుండి
జూడకుండెదు వాఁడ నర్జును మొగంబు

సుందరకా, బాణమిటు తెమ్ము. నేఁడు నీ రణరంగంబున తిరిగి శత్రుసంహారం బొనర్చి, వీరస్వర్గమునందు కుమారుం గలిసి కొనియెద

ద్రోణ—అల్లదిగో, దేవదత్తపాంచజన్యశంఖారావములు వినవచ్చుచున్నవి శ్రీకృష్ణుండును కిరీటియు సంశప్తకుల సంహరించి వచ్చుచున్నట్లున్నది.

[శ్రీకృష్ణార్జునులు శిబిరమునకు ప్రవేశము

అర్జునుడు—బావా, నిజమో పేనులనై యరుదెంచిన మన కిద్యోడ దుర్నిమిత్తంబులు తోఁచుచున్నవేల?

క. సైనికులు నవ్వుఁ గనుఁగొని
యానములు వాంచితొలఁగి యనిగదరవ యే
మానేఁడు వేణువీణా
గాన స్వరములును వీటఁ గానంగ్రుష్టా.

గీ. అలరు మొగముతోడ నభిమన్యుఁ డేలొకో
యెదురురాఁడు నాకు నిట్టిచో

చెవుల సోఁకు నొక్కొ చేవెట్టి కలంచిన
భంగిఁ ద్రిప్పికొన దొడంగె మనసు.

కృ—పార్థా! ఎందులకు లేనిపోని యనుమానములు? ఇది ద్రౌపది శిబి
రము నీవిందుఁ బ్రవేశింపరాదుగదా, ఓరీ ఎవడురా అక్కడ?

సేవ—దేవా, ఏమియాజ్ఞ.

ధర్మ—హా భువనైకవీర, అభిమన్యుకుమార!

అర్జు—బావా, అగ్రజుని పలుకులు వింటివా?

ధర్మ—(ప్రవేశించును)

అర్జు—అగ్రజా,

క. ధనురాచార్యుఁడు దగఁ బ
న్నిన పద్మవ్యూహ మొరులు చేరరు చొరఁ బం
చనుమానింపక తనిఁ జొరదు
మనదుగదా మీయుపాయము లాలకింపన్

అయ్యయ్యో ఎంతవిపత్తు సంభవించినది?

ఉ. అమ్మనసొచ్చుచొప్పు దెలియన్ వినెనంతియెకాని యుమ్మలం
గ్రమ్మఱుభంగి వాఁడు వినఁగానఁడు దీనినెఱుంగ కున్కిఁ బా
పమ్మునఁబోయి మీరు సొరఁగాంచిన నుక్కునఁజొచ్చి యోధబృం
దమ్ములచేత ద్రుగ్గఁడుగదా కురువీరులు చుట్టుముట్టినన్.

ధర్మ—అభిమన్యునిఁ బోఁగొట్టుకొన్న దురాత్ముఁడను నేనే. కలిమి
హీనుఁడనై రా[illegible]సుఖా[illegible] నమాస[illegible]ండను కుమారుని కదనం
బునకంపిన పాపాత్ముఁడను నేనే.

అర్జు—అక్కటా, కుమారా!

సీ. హంసతూలికా పాన్పునందుఁ బొందెడు మేను
కఠినంపు నేలలోఁ గదిసెనేఁడు

గొడుగుల నీడపై నడరఁజన్నగు మోము
పొరిఁబర్వు పెంధూళిఁ గ్రుంగ నేఁడు
లలనలు లీలమైఁ గొలువనుండెడు భోగి
వటభులలో నున్నవాఁడు నేఁడు
నానాజనములకు నాథుఁడై శోభిల్లు
దొర యనాథత్వంబుఁ బొరసె నేఁడు
ఆ. వినయరతుఁడు హృదయవిదుఁడు సుభద్రగా
రాబుబుట్టి మగలరాజమాన
ధనుఁడు దివిజరాజసుసుమఁడు నాచెలి
కాఁడుముద్దులాడు లేఁడు నేఁడు.

ఉ. అక్కట, మందభాగ్యనటునట్టి తనూభవరత్న మెవ్విధిన్
దక్కెవిధాతనిర్దయుఁడొసంబను నే కడుమేలివస్తువుల్
పెక్కుదినంబులుస్కయరి బృందముపిల్చినఁ బోటుబంటనై
యక్కట కేశపోయితి మహాగుణభూషణుఁ గోలుపోయితిన్.

అగ్రజా, యుధిష్ఠిరా,

ఉ. పావనినేఁడియుండఁ దాశోపార్ష్ణఁడచ్చటలేఁడె రొండుమై
బోఁవగఁబంచితే ద్రుపదుఁబోరికి సాత్యకిరాక తక్కనే
భూవర, మత్స్యనాథుఁడెటపోయెను జెప్పరమైన నీకునుం,
గావఁగరాక తక్కెనో తెగింగతమీమి సుభద్రపట్టికిన్.

కృ—అర్జునా, ఊరడిల్లుము. నాకు మేనల్లుండగుటచే నభిమన్యుని దుర్మ
రణమునకు నాచిత్తంబును ఖేదాయత్తంబుగాక పోలేదు. అయిన
జననమరణములు జీవులకు సహజముకదా!

చ. ఇటుఁదగునయ్య శోకములకు స్వల్పునొకడ యిట్లుకాదెయే
మిటికినలందారకా సునఁబుమేకొని యాయుధజీవనంబునూఁ

దుటయు నెఱుంగవే రిపులద్రుంచి యశంబిలనించి పుత్రుఁడె
క్కటి దివిజాలికోల్ ప్రియముకాకిది యప్రియమే తలంపగాన్.

గీ. ఎఱుఁగవలయు దానినెఱిఁగి శోకించుఁడగు
నట్టిపీకు వగవనగునె పార్థ
నీదువంతనూచి నీవారలందఱు
దీనులైరి వీరిఁదేర్పవలదె ?

అర్జు—అన్నా ! అభిమన్యుండు రణంబున నెట్లు మెలఁగెనో తెలిపి దుఃఖోద్విగ్నంబై యున్న నాహృదయంబున శోకోపశాంతిఁ గల్గింపుము.

ధర్మ—నాశాబాలుని శౌర్యధుముల వర్ణింప నోరెట్లాడును ? సుందరకుఁడు "కుమారుఁడు సంగరరంగమున మధ్యందిన మార్తాండుని వలె వెలింగె" నని వర్ణించె. ఆదుష్టుఁడు సైంధవాధముఁడు భీమాదుల నిరోధింపకున్నచో కుమారుఁడు సురక్షితుఁడై యుండుఁగదా !

అర్జు—ఆసైంధవుఁడే మత్తనూజుని మృతికిఁ గారణంబయ్యెనా ! ఓరోరి సైంధవహతకా ! ఎంతపనిచేసితివి. అర్భకా ! బాబా !

మ. వినుఁడీనాఁడు ప్రతిజ్ఞ నీవు నిఖిలోర్వీనాథులున్ సింధురా
జునవశ్యంబును నెల్లి సంపుదు భయస్థుండై నిజాంభోధినన్
వనజాక్షున్ శరణంబువేఁడినను గర్వంబేది నన్నుండగం
గనినం బోరుదొలంగబోయిన నెఱుంగంగాని సత్యవ్రతా.

మఱియును,

చ. అనిమిషదైత్యకింపురుషులాదిగ నెవ్వరువచ్చి కాచినం
దునుముదు నెల్లిసైంధవునిఁ దోయజమిత్రుఁడు గుంకకుండుము
న్ననరవరేణ్య యుత్తెఱగు నాకొనరింపక రాకయున్న నే
ననలము సొచ్చువాఁడ నృపులందఱు జూడగ గాండివంబుతోన్.

కృ—అర్జునా! ఎంతపొరపాటొనరించితివి. దుర్యోధనాదులు నీప్రతిజ్ఞ
నాకర్ణించి సింధురాజునెందైన నిగూఢముగ నుంచినచో నేమి
చేయదగును? ఇక్కన్ను ఇట్టిది నగచినలాభమేమి? ప్రతిన
చెల్లించుకొనుటయే కర్తవ్యము.

అర్జు—ఏమిచేసినను నా సుతుండు రాఁడుగదా.

అనుబంధము 2

కృ—మరల విచారమా? గీతారహస్యము నెరింగిన నీవే యిట్లు బేలవై
పోయినచో నిక నదితరులమాట చెప్పవలెనా? రమ్ము. పుత్ర
శోకజలధి నిమ్మగ్నయైన సుభద్ర నూఱడింపవలయు.

(నిష్క్రమింతురు)

శ్రీ

పాండవవిజయము

చతుర్థాంకము

ప్రథమరంగము

[ప్రవేశము : సైంధవుడు, దుర్యోధనుడు]

సైంధ—బావా! నన్ను జంపుటకుం బార్థుండు ఘోరప్రతిజ్ఞ పూని సంగ్రామమున సురపతుల బలారాతుల సమానముగనే పోరాడిరిగదా! అదియుంగాక నభిమన్యుని కౌరవయోధులందరును నిదురొర్చిరే. అతడు నాయొక్క చేతనే వధింప బంతమూనె నేమో?

ఉ. ఏనొకరుండనే తనకు నిగ్గొనుచేటి తావకుం
బూనిననాడు ఫల్గునుడు పోరి వధించు కృపాదిమిత్రా
కేసరి సంకటంబువగ చేటికి నాకెటు పోయెదన్
వానిప్రతిజ్ఞ కడ్డుపడువారెవరుందురు సిద్ధసాధ్యులున్

దుర్యో—సింధుపతీ! అకారణముగ నీవిట్లు భయపడుచుండ నేలకో?

మ. మును నీవెన్నితి విక్రమాఢ్యులని మున్ముంగొందరన్ ద్రోణకృ
పును హార్దిక్యబలంబు సౌబలుని రాధ్యుం జేవయుని సోమద
త్తుని ధైర్యంబును శౌర్యమున్ గలుమహాదోర్దర్పమున్ గూడ నె
న్నిననీకిట్లగుజూడ మిట్టిమగలు న్నేయేలనీకిత్తురే.

నీవాపన్నునాదికి వెరవవలదు. దివ్యాచ్ఛంబు చేరరాని యభేద్య వ్యూహంబుల బన్నింతును. భయమువిడిగి యుండుము.

సైంధ—రాజా! నీవెంత చెప్పినను నాగుండె కుదుటఁబడకున్నది.

దుర్యో—ఇంతకును నాచార్యుం డర్జున పక్షపాతియై రణంబున మెలంగుచుండుటచే డెందము కొంచెమలముకొనినది. అర్జునుఁడు నిన్నటి దినంబున ద్రోణాచార్యుల నతిక్రమించి, శ్రుతాయుధ ప్రముఖ మహారథికులం జంపె. ఊఁసు మిప్పుడయ్యాతనిఁ బిలిపింతు, ఓరీ సేవకా!

భటు—చిత్తము దేవా!

దుర్యో—నీవు సత్వరము ద్రోణాచార్యుల నిటుఁ బిలిచికొనిరమ్ము.

భటు—చిత్తము దేవా!

[ద్రోణాచార్యుఁడు ప్రవేశించును]

దుర్యో—(నమస్కరించి) ఆచార్యా! అయ్యాసనం బధిష్ఠింపుఁడు.

ద్రోణు—సుయోధన! నీవదనము విచారక్రాంతమై యున్నదేల?

దుర్యో—ఆచార్యవర్యా!

చ. నినుఁ బలీఁదాఁటి ప్రజనేలకు గోలకుఁ దెచ్చుచున్న యు
ర్జునుఁడలయింపఁబైన నటనూఁడవు పాండవపక్షపాతివీ
మనమటుగాన యీవ్యూహము మాఁదెనఁ గప్పరయింగు జాపవై
యునికి యెఱుంగవచ్చె నటులూరట గావరమిచ్చినాఁడవో.

చూడుము పార్థప్రతిజ్ఞ నాలకించి జయద్రథుండు భయకంపితుండై యున్నవాఁడు.

గీ. సైంధవుపకడ్డమున్న రాజవ్రజంబు
పార్థునాకకు వెలఁవెలఁబారఁజొచ్చె
నాత్రిఁబలుకు నామాటల కలుగకకట
జావకుండంగ నాతని గావవయ్య.

ద్రోణు—సుయోధన! ధర్మరాజుం బట్టికొనుటకె యీవరకే ప్రతిన బూనియుంటిని. వృద్ధుండనగుట సంగరరంగంబున శీఘ్రగామినై మెలంగజాలను. గాండీవియు నీవును శస్త్రవిద్యాకౌశలం

బున సమానులు. నీవాతని నెదుర్కొనుము నేను యుధిష్ఠిరు బట్టు
కొనుటలో నియుక్తుఁడనై యుందును.

దుర్యో—ఆచార్యా!

చ. నినుఁ గృతవర్మ గెల్పు నని నీవనర్చ వకరంబు నోర్చు పే
ర్చిన నరు సేన కాదు సురసేనగు సురసేనయు నింద్రుఁ డైనఁ దాకి పే
ర్చునె యది కార్యతంత్రమునఁ జూచితయేని భవన్నియోగమున్
గొనక గోని చేసెదన్ యశముఁ గోల్పడకుండఁగఁ జూడుమయ్యొదక.

ద్రోణు—రాజరాజ. అట్లధైర్యపడఁ జనదు నేనునీకు మహామహిమో
పేతంబగు కవచం బిచ్చెద నిది తొల్లి దేవేంద్రుడంగిరసునకును
నాతనిచే బృహస్పతికిని బృహస్పతిచే నగ్నివైశ్యాసునకును, నగ్ని
వైశ్యునిచే నాకును నీయఁబడినది. దీనిం ధరించి యర్జును నెదు
ర్కొనుమా రండు. వినుండు పిగో రథనేమిధ్వానంబులు మిన్ను
ముట్టుచున్నవి, రండు

(నిష్క్రమణ)

ద్వితీయ రంగము

[ప్రవేశము : కృష్ణార్జునులు]

అర్జు—బావా, అచ్యుతా, ఏమిది, భానుఁడింక పడమరకొండకుఁ గ్రుంకు
చున్నాఁడు. మహారథాదులు వ్యూహసేన లడ్డంబుగనుండుటచే
సైంధవుని జాడ కానరాకున్నది.

కృష్ణ—కిరీటీ, ఇందులకేనొక యుపాయ మూహించితిని. సూర్యాస్త
మయ మగువరకును సింధుపతి యీవలకు రాఁడు అతఁడు రాకు
న్నచో నీవు వితథశపథుండవగుదువు.

గీ. చక్రజలము నైనఁ గఁజనదింగ నినుడు ప
శ్చిమ ధరాధరంబు సేరఁబోదు
దీని కొకయుపాయ మేనుఁ గల్పించెదఁ
దానఁ జేసి కాసి దాదొవదఁడు.

నానుదర్శనచక్రముచే దిమిరకారియగు సహస్కరుని గప్పి పుచ్చెదను మాయాతిమిరంబులంగని సైంధవుం డీవలికి వచ్చునంతనీ వతనిం దునిమి కృతప్రజ్ఞుండవు కమ్ము (చక్రముచే సూర్యునిఁగప్పి) యర్జునా, త్వరపడుము రవిగ్రుంకెను సంతసంబున, చేరెక్కి నిలుచుండి పడమటి దిశవంక జూచుచున్న యా సింధుపతి యదుగో (సైంధవుని చూపును)

అర్జు—అచ్యుతా, గమనించితివా ఇదిగో యాశిరంబు నిదే దునుము చున్నాడ (బాణము బ్రయోగించి సైంధవ శిరముం దునుమును)

కృ—అర్జునా! ఆతని శిరము నట్లె యాకాశంబునఁ గొండొకవడి నిలుపుము. నేనీ తిమిరంబు నంతరింపఁజేసెద (చక్రము నుపసంహరించి) అదిగో సూర్యుం డెప్పటియట్ల మింట వెలుగొందుచున్నాఁడు. చూడుమర్జునా, సైంధవుండు భాస్కరాస్తమయ మయ్యెనని వెలికేతెంచుటయుఁ నీ వతనిం దునుమంగనే భానుఁ డుదయించుటయుఁ గౌరవుల కుపితాత్ములఁ గావించినది.

అర్జు—అల్లదిగో, కౌరవయోధులు లేచి వచ్చుచున్నారు మదీయశరంబుల నొవ్వజేసెదను (కొంతతడవుండి)

గీ. దనుజవైరి యొంటఁబడినంత నింతవంగ
వలయు సింధురాజాతల నభమున

నెచటనైఁ జుండఁడ నేమిటి కివ్వధ
మాచరింపవలసె నయ్య! చెపుము.

కృ— అట్లయినఁ జెప్పెద నాలింపుము. సింధుదేశాధీశుఁడగు వృద్ధక్షత్రుండు తపమాచరించుచున్నతఱి నాకాశవాణి "నీ కుమారుఁడగు సైంధవుని శిర మాతఁ డేమఱిపాటుగనున్నతఱి వధింపఁబడు" నని పలుక, నారాజర్షి "నాకుమారుని తల యెవనిచేనైన నేలకుఁబడఁ గిందఁబడినంతనే, యాహంతకుని శిరస్సు సహస్ర శకలములగుఁగాక" యని శపించి యుండెను. అతఁడిపుడు శమంతపంచక సమీపంబున నున్నవాఁడు కావున

క. ఈతల పుడమిం బడనీ
కాతని తొడమీఁద వైచు నది చూపని ని
ఖ్యాతంబగు పాశుపతము
చేతనయగుఁగాక యొంటఁ జెల్లును మనకున్.

అర్జు— బావా! నీవు చెప్పిన చొప్పుననే చేయుదును.

(పాశుపతాస్త్రము విడుచును)

తెరలో

ఓహో! ఆశ్చర్య మాశ్చర్యము సింధుపతిశిరము తపోనియుక్తుండై యున్న వృద్ధక్షత్రుని దోసిలిం బడ నతండులికిపడి క్రింద బడద్రోసె. అతని శిరస్సు వెంటనే సహస్రశకలైనది.

కృ— రమ్ము. యుధిష్ఠిరు కడకరుగుదము.

(నిష్క్రమింతురు)

ద్వితీయ రంగము

[ప్రవేశము : దుర్యోధనుఁడు]

దుర్యో — సేవకా ! ఆచార్యునిఁ దోడ్తెమ్ము.

సేవ — చిత్తము దేవా !

దుర్యో — అక్కటా !

ఉ. ద్రోణుఁడు కర్ణుఁడుం గృపుఁడు ద్రోణసుతుండును నేలవాని గీ
ర్వాణులకైన నెనయవచ్చునె యెవ్వరి నాజిఁ గౌరవ
త్రాణపరాయణత్వమున దర్పము నూపఁగనేమి చెల్లము
క్షీణపరాక్రముండగుచు కిరీటికి నిక్కపుటక్కువచ్చెనే.

[ద్రోణాచార్యుఁడు ప్రవేశించును]

దుర్యో — ఆచార్యవర్యా ! నమస్కారము ! కూర్చుండుము.

ద్రోణ — (కూర్చుండి) రాజరాజ ! నన్నుఁ బిలువనంపిన దెందులకో
 యెఱుఁగనగునా ?

సీ. బల్లిదుఁడగు భీష్ముఁబడఁద్రెచి సోదర
 వర్గంబు దాను ససర్గళముగఁ
గ్రాలెడు నేఁడు శిఖండి యింతకు మున్న
 పొలిసె నేఁ డక్షౌహిణులు కిరీటి
చేత సైంధవపాటు చెప్పఁ జిట్టులు నాకు
 బూని యేతెంచి, కాంభోజవిభుఁడు
జలసంధుఁడును సుదర్శనుఁడును లోనుగాఁ
 గలుగు భూపతులు పెక్కండ్రు నేఁడు

సీ. గాంగఁ గూలిరి వీరిలోఁ గొందఱైన
నొండెఁ బాంచాలబలమును బాండవులను
దండిపై తెగఁజూచిన నొండెఁగాక
యెట్లు వాయు నాకిందఱ ఋణము నెపుడు.

ఐనను ఆచార్యోత్తమా!

క. నరుఁడనుగుబంటు గావునఁ
బొరిగొనఁ జొరవీవు సూతపుత్రుఁ డొకఁడ మా
త్తిర మార్గాని మొదునతనికి
వెఱవును గఱితలును లేవు వీఱుంకగుటన్,

ద్రోణు—ఓయీ! రాజరాజ! ఈ సంభాషణము లాడుటకేనా నన్ను
పిలిపించినది? ఎంతమూఢమతివి! నాఁడు ద్రౌపది కృత్యంబులు
నిండు సభలో నొలిపించితివి. మాయాద్యూతమున ధర్మజుని
గెలిచితివి. ఇది యా యధర్మకార్య ఫలంబని గ్రహింపఁజాలక
నా సేనానాయకత్వఫలమని నిష్ఠురాలాపము లేల యాడెదవు?

చ. ననుమదిఁ దూటువోవు వచనంబుల నేటికిఁ బల్కు నొంప న
ర్జునిని జయింపరాని పటురీతులఁ జెప్పని దేవకోటికై
నను నవిజయ్యు భీష్ముఁ బ్రధనంబున నాఁడు నవగౌరవుల్
మన రనితోఁచె నాకు నభిమానముఁ గాచుటకై పెనంగెదన్.

నిక్కువముగా నీకీ యాజిని సాహాయ్య మొనరింప నేతెంచుట
నాతప్పిదమే యగును ఇంతవట్టుండియు నిదధర్మ మార్గానువర్తి వ్యా
చరించుచుంటివి. నీకెట్లు జయమబ్బును!

ఉ. అన్నివిధంబులం బరిచితైనను నక్కటికంబు లేక నా
రిన్నిరిమాలి కానలఁ జరింపఁగఁబంచినఁ బోయివచ్చియు
న్నాన్నయుఁ దమ్ములుం దమకు నయ్యవగింజెడి కానికి
ట్లన్న వారిమాన్పకుటకోర్చితి నే నొకబ్రాహ్మణుండనే!

కావున ధైర్యమూని సంగరమొనరింపుము. కౌరవసైన్యంబును గలగుండువడుచున్న యీపాంచాలురఁ జంపక కవచము విడువను. ఇదే నాశపథము.

క. కావున మాసైన్యంబులు
నేవసెడక సంగరంబు సేయునటులఁగా
నీవుత్సహించి నిజబా
హావిభవమునూవుకీర్తి కనురూపముగాన్.

(నిష్క్రమణ)

శ్రీ

పాండవవిజయము

పంచమాంకము

ప్రథమ రంగము.

[ప్రవేశము : ధర్మరాజు-సుందరకుడు]

ధర్మ—సుందరకా! సంగరరంగ వృత్తాంతమేమి?

సుంద—దేవా! సాత్యకి పాండవ సేనలతోఁ గౌరవ సైనికుల నురు
మాడుచుండుట గాంచి క్రోధోన్మత్తుడై కర్ణుడు

మ. తలలుం జేతులుఁ గాళ్లునుం దునుముచున్ ధాత్రీస్థలిం బెక్కు తి
ట్టలుగావించి రథపతాకములు ఘోటశ్రేణులున్ వారణా
వలులుం జేర్పఁగ బైపడెం బటిమ దుర్వారైక దర్పోద్ధతిన్
బలముం జేవయుఁ జూపె నిష్ప్రతిభయానందంబు రౌద్రంబుగన్.

రాధేయుని శౌర్యంబు విలోకించి అచ్యుతుం డర్జునుం జూచి
యిట్టులనె.

గీ. ఇట్లు దళితమొనేని యిప్పుడ యీతఁడే
ద్దిక్కువారినెల్ల నొక్కమొత్తు
గాఁగఁ బిలుకుమార్చు గావున నెమ్మాయ
నైనఁ బ్రతివిధాన మాచరింపు.

యదుభూషణుం డంత నాలోచించి పార్థుం గాంచి "భీమసుతుం
డగు ఘటోత్కచుండు పెక్కు మాయలు దెలిసినవా డగుటచే నాతఁ
డొక్కఁడు మాత్రమే కర్ణు నెదిరింప సమర్థుం డతని రావించి రాధేయు

నెదుర్కొనుమని బోధింపు" మనిరి. అర్జునుఁడు వాసుదేవుని యాలో
చనముచొప్పున హిడింబానందనుని బిలిపించి యాతనితో నిట్లు వచించె.

ఉ. పాండవసైన్యముల్ చెదరి పాఱెడుఁ గర్ణునిచేత నోర్చియు
ద్దండత నీదు శౌర్యమును దర్పము నేర్పడ నిల్పి నింపుమా
తండనిరాత్రి నీకుఁ గడుఁ దక్కువ దంష్ట్రులకున్ జయంబు వు
గ్రుండవొనంగఁ గాన్పు మహిరాఢ్యకి నొక్కెడ గెల్వుమీతనిన్.

ఇట్లు చెప్పిన నంగీకరించి ఘటోత్కచుండు కర్ణుపైఁ గవిసె—

ధర్మ—తరువాత నేమిజరిగెను?

సుంద—తరువాత నో ప్రభూ! పాండవులకెడఁ బాగ్యవైరమూని యున్న జటాసురు తనయుఁడగు నలంబుసుండను కురుయోధుఁడొ నవరోద్ధతుండు దెలిసి యుద్ధమునకు సంసిద్ధుడై, కర్ణునిం దాఁకిన హిడింబానందను నెదుర్కొనె నంత నయ్యిరువురకును భయంకరమగు రణంబు ప్రవర్తిల్లె. మాయురాహిత్రుండంత నయ్యిలంబుసుఁబట్టి నేలంబడవైచి కొట్టె అలంబుసుఁ డిట్లు యుద్ధరంగంబున నిలిపి ఘటోత్కచుండు కర్ణునిం దాఁకి యనేకములగు మాయలంగల్పించి సూతనూనుని చిత్తము కర్తవ్య విమూఢ మొనర్చునంతలో వాయునందనుని శత్రువగు నలాయుధాసురుఁ డేతెంచి హైడింబు నెదుర్కొని మడిసె. కర్ణుం డంత చేయునదిలేక యింద్రదత్తంబైన శక్తిం బ్రయోగింప ఘటోత్కచుండు బోరగిలంబడి, నాలుక వెడలఁబెట్టి, విశ్వతా త్ముఁడై పరలోకమందె.

ధర్మ—అక్కటా, హైడింబ, నీమరణవార్తనాకర్ణించి భీమసేనుఁ డెంత గాఁ గుందెనో కదా, సుందరకా, తరువాత నేమిజరిగినది?

సుంద—తరువాత నో దేవా, విరాట్ద్రుపదులను ద్రౌపది మామలలో ముప్పురుని కుంభసంభవుని జట్టుముట్టిన నతిఁడు జపితుండై

శా. చంచద్బాణపరంపరా ప్రహతులన్ సైన్యంబుఁ గ్రూరోద్ధతిన్
జింజింబించిన సింహ సేన్నఁటిచేసినస్సీ భూరి బాహాబల..
బంచుఁ గూలిచి వెంగి నోఁగుపితుండై మత్స్యభూవల్లభుం
బాంచాలక్షితినాథునిందుఁ ము దర్పస్ఫూర్తిఁ గోభిల్లఁ న్

ధర్మ—అప్పటా, విరాట్ద్రుపదులారా మాకొరకు మీరావలీకణంబున
నమువులఁగోల్పోవలసి వచ్చెనుగా? తరువాత నేమిజరిగినది!

సుంద—తరువాతనో మహారాజా!

ఉ. భీముఁడా కిర్ణుఁగదిని భీమనగూర్ధతి శీఘ్రగామియై
ద్రాముఁడా సపాతవవిధుఁ బు [illegible] క్రూర సైన్య మృదన్
భీమ సి హాజులన్ రయమునఁ బెంపుఁగ గర్జుఁడు గూల్చెమార్గణ
స్తోమముచం గురుప్రతతిచూడ్కులకు గ్రమముగఁ బోసర్పుసన్

ధర్మ—తరువాత

సుంద—తరువాత నోమహారాజా ధనుర్విద్యా గురుండగు నాచార్యు
డును పార్థుఁడును గొదమసింగములవలెఁ నొకరినొకరు
తాఁకిరి,

చ. వోరకొని దివ్యబాణములఁ ద్రోణుఁడు బల్విడినైంద్రమాదిగా
నరుపయింపేయు నాతఁడు మరణబునఁ గొంకక తత్తదస్త్రము
ల్వైరపుర నేసివేసి యఫలీకరణంబొనరించి పెర్వుఁడ
ద్వైరథరంగాలమాన్ గురునిహారితమై యుడుగుం బొడింబొగిన్

దేవా! ఎల్లరును హాహాకారములు మూర్ఛిలవించి కద
నమును నడపెసరి తలఁచిరి. అంతటను మున్ను సుయోధనునిచే
మానాడఁబడే మునఁబు కనలియున్న గురుఁడు ప్రళయకాల
భాను [illegible] తీక్ష్ణముగ వెలుంగుచు మహామహిమో
పేతంబులును, మంత్రయుతంబులునునగు నస్త్రంబులఁ బ్రయో
గింపఁగా,

మ. క్షితియుం బర్వతకోటియున్ వడఁకెనగ్ని చ్ఛాయలయ్యె దిశ
ల్పతురంభోనిధులుం గలంగె భయములోలంబయ్యె దేవవ్రజం
బతిసంక్షోభమునొందె శోకమెుయి సైన్యద్వంద్వమున్ ద్రోణుఁడు
ద్ధతి బ్రహ్మాస్త్రము నార్చికోసియుతమంత్రస్ఫూర్తి నంధించినన్

ధర్మ—(ఆత్రముతో) సుందరకా, అనుజుఁడు పార్థుఁడప్పుడేమిచేసె ?
కృష్ణుఁడు ప్రతివిధాన మెఱిఁగింపలేదో కో.

సుంద— దేవా,

గీ. అంతరంగమునందొక యింతదోని
యలుకు లేక తనర్చి బ్రహ్మాస్త్రమునను
వేఁడుకొని మరలించినవిధముఁదోఁప
నద్భుతంబుగ వాగించె నర్జునుండు.

ఇత్తెఱంగున నిరువురును గెలుపోటములు లేక పోరుచున్నతఱిని
కర్ణుఁడర్జును నెదుర్కొనఁ, ద్రోణుఁడు పాంచాలురపై గవిసె
నాతని యద్భుత ప్రభావమునఁ గోపక పాంచాలురు చీకాకుపడి
యున్నతఱిని భీమనకులసహదేవులు పార్థుని సమీపించి

గీ. కొలుమనఁగి గురుండు పాంచాల సేన
సేలకును గోలకును దెచ్చె నీవుగిడఁగి
కౌరవులఁ బాఱు వరపు మేకలను దైవ
నతనిఁ బరిమార్చుఁ జేకొని యుబ్బలంబు

అందరును నపు డయ్యాచార్యునిపైఁ బడిరి ఆచార్యుని విజృంభణ
ముంగని మనవారెల్లరు నిశ్చేష్టులై కొంతసేపు మిన్నకుండి
యుల్లాతలపోసిరి

మ. కరులం గూల్చుచు దేరులన్ ... గర్జిల్లి ఘోటవ్యూహములన్
కరులన్ నెత్తుటఁ దేల్చుచుఁ గాదొలఁగ నాకారూప ఖండంబులై

తోరగం జేయుచు, కుంభజుండు నిలసద్దోర్దండ చండాకృతిం
దొలఁగై చనుదెంచు నేపుమనలం దీర్పంగనోపుందుదిన్.

ధర్మ—కృష్ణార్జునులు మిన్నకుండిరా సుందరకా?

సుంద—ప్రభూ! ద్రోణాచార్యుండు బవరంబున మెఱంగిన చండం
బుంగని వాసుదేవుండు విస్మయవిస్ఫారిత నేత్రుండై యర్జునుం
గని యేదియో యుపాయము నాలోచించుచుండెను.

సేవకు—(ప్రవేశించి) దేవా! శ్రీకృష్ణార్జునులు తమ్ము వేగముగ రణ
స్థలికి రాఁగోరిరి.

ధర్మ—కారణమేమై యుండును నరే ఇప్పుడే రణాయుధధారణ
మొనర్చి వచ్చుచున్నానని చెప్పుము. పొమ్ము. సుందరకా!
నాతోఁగూడ రమ్ము.

(నిష్క్రమింతురు)

ద్వితీయ రంగము

(శ్రీకృష్ణార్జునులు భీమ నకుల సహదేవులు ప్రవేశింతురు)

కృ—అర్జునా, అశ్వత్థామ [illegible] తిరంగున
నున్నవాఁడు.

చ. అని మొనదేవగాయపులకై [illegible]
త్మ్యుని కొక మాట సెప్పిన మహాత్మ [illegible]
తినయులఁ బాయుధంబు దిగఁద్రావి [illegible]
తరిఁ బంచమాస్య [illegible] గెల్చెదము [illegible].

అర్జు—నీవు చెప్పిన యుపాయము [illegible] చేసెదను [illegible]
గుడు గాని యసత్యము [illegible]

కృ—నిన్ను పలుకుమంటినా! ఆచార్యుని రీతింగాంచితివి కదా. నీవు చెప్పినను సరే లేకున్న నెవరిచేనైనఁ జెప్పించినను సరే అట్లు చెప్పింపకున్నచో నేఁడు సూర్యాస్తమయమునకు కాలుఁడు మన సైన్యమును మనలను గూడ కృతాంతమందిరమున కతిథులుగఁ బంపఁగలఁడు.

భీమ—అచ్యుతా, ఎవరు చెప్పను కెవరు చెప్పుమనిని వంచనముండ నక్కఱలేదు. ఏమని పలికిన యాచార్యుం డస్త్రసన్యాస మొనరించునో తెలుపుము నీవు చెప్పిన చొప్పునఁ బలికెదను

కృ—బావా, నాతోఁపను అశ్వత్థామ యను పేరుఁగల భద్రదంతావళము పడినది. నీవేగి యుగ్గురుండు వినునట్లు అశ్వత్థామ చచ్చె, నని బిగ్గరగ పలికిరమ్ము, అంతియ చాలును.

భీము—ఇదే పోయివచ్చెద.

(పోయి తిరిగివచ్చి)

బావా, అచ్యుతా, నీవుచెప్పినయట్లు పలికితిని. ఆచార్యుండు విచ్చుపడి, మరల రెట్టించిన కోపముతోఁ బాంచాలరథికుల నిరువది వేవురం జంపి సైన్యంబు నిరుమార్చఁజొచ్చె

కృ—కట్టా, ఆచార్యుండెట్లస్త్రసన్యాసము చేయఁగలఁడు

భీము—నాపలుకుల నాచార్యుండనాదరముచేసి సత్యవాక్యాలంకృతుండైన యగ్రజుడే యీపలుకాడినచో నతఁడు తప్పకనమ్మి యస్త్రసన్యాస మొనరించును.

[ధర్మరాజు ప్రవేశించును]

కృ—యుధిష్ఠిరా, నీకొరకే [illegible] అల్లదిగో [illegible] మాపక్షసైనికులఁ జంపు చుండెను చూచితివా [illegible]ము.

గీ. అదరి యీరీతి ననఁగ నశ్వత్థామ యనుచు
ద్రోణుఁడెదను సిగ్గెట్టయుఁ గ్రుంగిపోక
యుండ నేరఁడు కౌరవుఁ డీదొంగ లెవ్వ
రైన వినుదురు నాతఁడు వచ్చువిపుమనుచు

ధర్మ—మనమిప్పుడేమి చేయవలెను ? మీరే పరమాత్ములై యుండ నింక నే నేమొనరింపఁ గలాఁడను?

కృష్ణ—నీవు వాళును బాహువుగ నేగి సంగ్రామ మొనరింపనక్కఱలేదు. కొంచెము వాక్సాహాయ్యమును జేయవలయును. అంతియే చాలును.

ధర్మ—ఏమి? అనృతవాక్కుచేతఁ సాహాయ్యము నొనఁ జేయుదునా.

కృష్ణ—మాకు కావలసిన దప్పటమే యైయున్నది.

ధర్మ—అట్లయినచో నియ్యకొనజాలను.

కృష్ణ—నియమము విడిచిన చొప్పున జేయుము. ఆచార్యుండస్త్రసన్యా సమొనరింపనిది మనకు విజయము సున్న. అయినను సకల ధర్మవేత్తవు నీకుఁ దెలియని ధర్మములు లేవుగదా! ప్రాణవిత్త మానభంగ సమయములు నసత్యము వచించిన దోషము లేదను సూక్తి నెఱుఁగవో, ధర్మరాజా!

క. మను నీతినొప్పింపక
సముచితముగఁ గాదికొను మానక్యవచనదో
షము లేదు ప్రాణరక్షణ
సమయంబున నతఁడుకూడ చెప్పెనయనుమీ.

ధర్మ—హరహరా, వాసుదేవా, ఎంతమాటాడితివి. సూనృతవాక్పరిపాలకుఁడనని పేరందిన నే నాచార్యునితో నిట్టిదంటి నేని, ఆచార్యుని మేనఁ బ్రాణములు నిలుచునా? విశ్వసించి గురుని యెదుట ననత్య మెట్లు పలుకఁగలుదును? నాకు రాజ్యముతో

నిమిత్తము లేదు. మహాత్మావరులచే నొసఁగఁబడుచున్న యుపదేశా లమునుబట్టి గహనవానంబొనరింపఁ బోయెద నంతియే. తపోధనులగు ఋషులయుపదేశవాక్యంబుల నాకర్ణించి ధన్యుల మగుదుము.

కృ—రాజ్యకాంక్ష లేనప్పుడీ యుద్ధమేల? మొట్టమొదటనే విరాగివై, సోదరసహితంబుగ మునిజనవానయోగ్యములైన కాననములఁ జరింపఁబోయినచో నిందఱు సైనికులు నీకొఱకై రణంబున బ్రుగ్గియుండరుగదా! బావా! ఇది ధర్మమై యుండవచ్చునేమందువు.

ధర్మ—ఏమైననుసరే, సత్యమే జయమని సత్యమే శుభమని నమ్మియున్న నే నసత్యముఁ బలికి బ్రహ్మహత్యాపాతక మొడిగట్టుకొందునా? సత్యవాక్యపరిపాలనమున కయ్యేగదా ద్వాదశవర్షములు విపిన వాస మొనరించినది? రాజ్యమును విడనాడినది? వలయుచో నేనేగి యాచార్యునితో శాంతింపు మీ శౌర్యపరాక్రమముల నోపఁజాలకున్నారమని ప్రార్థింతు.

కృ—పాండవాగ్రజా! అట్లునీవు ప్రార్థించుటకు నతఁడు శాంతించుటకు భీష్ముఁడనుకొంటివా? నీయెడ వాత్సల్యముండుటంజేసి భీష్ముఁ డానాఁడు శిఖండిం బెట్టుకొని యుద్ధము చేయుమని చెప్పెం గాని ద్రోణుం డట్టివాఁడు కాఁడు. దుర్యోధనుని కడం జేసిన ప్రతిజ్ఞను బట్టియైన నాచార్యుని హృదయమును గ్రహింపఁ జాలవా? అతఁడు [illegible] బంతమూని యున్నతఁడే నీ వట్టి చేసినచో నీకిఁ జెప్పఁగలఁడా? సిద్ధాంతీకృతముగ గాండీవా [illegible] సంపదనుండు నుంచును. రాజకార్య [illegible] జాలకపోయిరి. ఆతఁ డాచార్యునితో నిన్ను వధింపుమనియే చెప్పియుండుఁ గాని యుండువలనఁ దనకు

మాప్పువాటిల్లునని భయపడి, మటల సీతో జూదమాడి మరి వంచించి సత్పురుషుల శాసనావాసము ప్రాప్తింపఁ జేయఁ దలఁచి యున్నాను

ధర్మ—ఏమైనను నరే నేనసృత మాడువాఁడను గాను.

కృ—ఆలోచించుకొనుము. ఒకవంక బంధునాశము సైన్యనాశనము. సహోదర నాశనము. మఱొకవంక రణంబున విజయము లభించినచో రాజ్యప్రాప్తి ఆలోచించుకొనుము.

భీము—మరియొకమారు నేనేగి ప్రయత్నింతును (వెడలును)

(తెరలో)

ఓరోరి ! అసత్యప్రలాపీ ! భీమసేన ! నీ యసత్యాలాపముల నేను లెక్క సేయువాఁడ గాను.

కృ—ఓహో ! ప్రమాదము ! ద్రోణాచార్యుం డింపులకుఁ గనలినచో సర్వము గుడువక్యాని యాగ్రహాగ్నియునఁ బడి మ్రగ్గిపోఁగలదు.

ధర్మ—అక్కటా! నాకెంతటి సుగషన్న సంప్రాప్తమైనది ! ఏమిచేయుట కును దోపకున్నది.

కృ—ధర్మనిదుఁడవు నీవొక నీళ్ల బిడ్డ నసృతము వచించినను ఆచార్యుం డస్త్రసన్యాస మొనరించునే కాని ప్రాణత్యాగ మొనర్పఁడు

ధర్మ—అయ్యయ్యో ! ఏమి చేయుదును, కృష్ణా ! ఇదంతయు నీవాడించు చున్న కపటనాటకము కాని యసత్యము కాదు.

(పోవును)

అర్జు—అగ్రజుఁడేమి చేయఁదలంచెను?
కృ—ఏమో.

(తెరలో)

ధర్మరాజు, 'అశ్వత్థామ చచ్చె' నని చెప్పుటచే ద్రోణాచార్యుఁ డస్త్రసన్న్యాస మొనరించి, బ్రహ్మధ్యానము నొంది

కృ—గురుఁడు ప్రాణముల బాసెనట.

[ధర్మరాజు ప్రవేశించును]

ధర్మ—కట్టా! ధనుర్విద్యాకౌశల! ద్రోణాచార్య! బాల్యమునుండియు మమ్మెన్ని యిడుములఁ బడి పెంచితివి! తుదకుఁ బాండవాన్వయ మనృతాలాపనిష్ఠ కిత మయ్యెఁగదా!

సుంద—(ప్రవేశించి) దేవా! ఆచార్యుండు తిరంబుగ రథంబునఁ గూర్చుండి యోగనిష్ఠం దవిలియున్న సమయంబున ధృష్టద్యుమ్నుఁ డేగి తననిశితకరవాలంబున గురుని శిరంబు ఖండించి, క్రిందబడవైచె.

అర్జు—ఏమీ? ధృష్టద్యుమ్నుఁ డిందు గురుని వధింపఁగా!

ధర్మ—అక్కటా ఎంతపని జరిగినది? దీనివలన నేమి ప్రమాదము సంభవించునోగదా!

కృ—ఏమి ప్రమాదమును సంభవింపనుకాని మృతకళేబరమును ఖండించిన ధృష్టద్యుమ్నుని చేటినరాక్రమము? రండు శిబిరమున కరిగి మఱల యిపుడేప త్తము. ఆచార్యమరణ కారణంబున కౌరవసైన్యంబులు నిశ్చేష్టతనొంది యున్నవిగదా! వారేమి యోచింతురో చూతము.

(నిష్క్రమణ)

తృతీయరంగము

[దుర్యోధనుఁడు, కర్ణాదులు, అశ్వత్థామ]

అశ్వ—గాంధారరాజ! నీవదనం బెట్లేల నిరుత్సాహము సూచించు చున్నది.

దుర్యో—(తనలో) అశ్వత్థామ కేమని చెప్పఁడుదు? తండ్రి మరణవార్త నాలకించి యితఁ డెంతగా కుందునోగదా, నాకు నోరాడకున్నది. (ప్రకాశముగా) ద్రోణనందనా! ఏమని వచింతును? శారద్వతా, మదీయఖేదకారణము నాచార్యపుత్రున కీవైన యెఱింగింపుము.

శార—ఆచార్యనందన, (ఊరకుండును)

అశ్వ—మీ వర్తనము నాకెంతయును సందియములకుఁ దావొసంగు చున్నది.

గీ. బలము లివియేమి నలుగడఁ బాఱఁజొచ్చె
కర్ణకృపముఖ్యు లేటికిఁ గలఁగిరేల
మొగము వడిరేల కివ్వను గన్నవారె
నిలువరింపంగఁ దగినయున నిలువు లేవ.

శార—రణంబున నువ్వలిసిన విషాదసంఘటనము నెఱింగించుచుంటి నాలింపుము.

సీ. పాంచాలపాండవ ప్రముఖ సైన్యంబుల
ద్రోణుండు బలువిడి ద్రుంచుచుండ
నుక్కటిపాండవు లొక్క చోటికివచ్చి
నిలువరింపఁగ లేక తలఁకటయును
నాముఁ డనుమాటఁ డశ్వత్థామ చచ్చెఁ జె
ప్పెని కుంభజునితోడ నాపటయును

నమ్మాటఁ గొనక ధర్మాత్మజునవ్యార్థ
యాచార్యుఁ డేర్పడ నడుగుటయును

గీ. భీముచేత నశ్వత్థామ నామగజము
మున్ను చచ్చుట కతమున నన్నరాధి
పతియు నది నిజముగ నట్లు పలుకఁ జాల
నడలియతఁ డాయుధంబులు విడుచుటయును.

కం. గురుఁడవుల యోగనిష్ఠం
దిరమై యుండంగ వచ్చి ధృష్టద్యుమ్నుం
డరదము మీఁద కరిగి త
చ్ఛిరోజములు పట్టి కొని యసిం దునుముటయున్.

అశ్వ—హా జనక! ఆలంబునఁ బ్రచండ కృతాంతుఁడవై వెలుఁగొందిన
నీవు తుదకు దుర్మరణము పాలైతివా!

దుర్యో—ఆచార్యమరణము మమ్మందఱ విషాదవేదనా విదళితమా
నసులం గావించినది.

అశ్వ—రాజరాజ!

ఉ. చాపులు లేవె యెందునని చచ్చుట యొప్పదె యుద్ధమందు సం
భావితు నమ్మహాత్ము దలపట్టి నొకించుక పాంచాల మాలుఁడు
మ్మైవడిఁ దాఁకి చిత్తమున నొద్దిరయేనర్పి ... రాదు ...
కేవిసనున్నఁగ వాఁడెయెగఁడే ... భంగపెట్టునె?

మరియు సుయోధన

క. నా దివ్యాస్త్రంబులు జా
హ్నాదర్పము నిండఁ ... నాఁడు
డాదిక్కు మూలి పగటుచు
చేదైన్యము ... సింహంబున్.

తండ్రీ, నీ మరణమునకే నేను ప్రతిక్రియ జన్మించితినా

గీ. పుత్రుఁ గనుట యెల్లశత్రుని చేఁ దల
వట్టి లాగు దినము బహుళకష్ట
సత్రుగుణుని కింకనన గెమిగలను నా
యిచ్చువాన కౌంతేయేంద్ర! గనుము!

దుర్యోధనా! రణంబును మాని యీరీతి నిర్వేదంబున విచారాక్రాంత వదనుఁడవై కూర్చుండఁ దగదు. రండు! రణము నొనరింపుఁడు, నా జనకుని మరణమునకు కారణభూతుఁడైన ధృష్టద్యుమ్నుని యుధిష్ఠిరునిఁ గూడ కసిమసంగెద. నాప్రతిన నాకర్ణింపుము.

మ. హరియుం బాండవులున్ మదీయ పటుబాహాశక్తి దివ్యాస్త్ర సం
స్ఫుర సంతాపపరీతులై మొనగఘోరస్ఫార సంక్రీడఁ ద
త్తురగస్యందన వారణప్రకరంబుల్ ప్రాంగణి పద్మంబిం చెద
స్ఫుర సంఘంబులు వచ్చి యుప్పొంగిన స్థూలాకార దర్పోద్ధతిన్.

అదియుంగాక నాకు జనకుఁడు ప్రసాదించిన యమోఘాస్త్రం బగు నారాయణాస్త్రంబుఁ బ్రయోగించి, నా సేవవర్త్యంగన నొనర్తు. సేనల బ్రోత్సాహించి సంగరంబున కుపక్రమింపుఁడు. నాశౌర్యప్రతాపములఁ జూతువుగాక

దుర్యో—ఆచార్యతనూభవా! అనుగ్రహింపఁబడితిని. నేనే సైనికులఁ
బ్రోత్సహింతును.

(నిష్క్రమింతురు)

చతుర్థరంగము

(రణరంగమున పాండవులు ప్రవేశింతురు)

ధర్మ—పార్థా! ఆచార్య మరణానంతరమున ఉల్లసించుచున్న కౌరవ
సైన్యము లీకతి విజృంభించుచున్న దేల! యెట్టి యాశ్చర్యము.

క. ఇలయును నింగియు నద్రువం
జెలఁగె మహారవము వారిసేనల గుఱు చా
వలుక నొనర్చిన నక్కట
బలరిపుఁ డేతెంచి తోడుపడినఁడ చినోకో.

అర్జు—అగ్రజా!

గీ. న్యస్తశస్త్రుఁడైన యాచార్యుఁ జంపిన
నెవ్వరొక్కవారి కివ్విధంబు
బలిమిఁ గలుగఁ జేసి కలుకమైననుచు నం
దియును పడగనేల శెలిఁచుకొనుము.

చ. జనకు నధర్మవృత్తిమెయిఁ జంపుటకై గలవట్టి నొక్కరుం
డనవిని రిత్తవోవునె మహాద్భుత శౌర్యమునస్త్రవీర్యముక్
మనము జగంబుఁ గన్న యుతిమానుమవిక్రమశాలి వీని నె
వ్వని కెదురంగ రాదనఁగ బ్రాఁకిన ద్రోణ సుతుండు భూవరా!

ఇంతకును నీ పలుకులు విశ్వసించితిగదా! యాచార్యుఁడు

గీ. అనఘ! నిన్ను శిష్యుఁడును ధార్మికుండును స
త్యవ్రతుండు నని మహాదరమున
నడిగె నీవు ధర్మహానికి నోర్చిన
గురుఁడు విశ్వసించెఁ గొడుకుచావు

రాజ్యకాంక్షాపరులమై యిట్లొనర్చితిమిగాని, యగ్రజా!

క. చలము గొనియిట్లు వధయుగ
వలయునె రాజ్యంబు దీనవచ్చిన కలిమిం
గలుగునె పెంపుం బేరును
వెలిమొతిమి లోకము నతు వేయును నేలా?

అదియునుగాక మనచేతుల దీరఁ ముఁ గూడి ఆచార్యనందనుని
కోపాగ్నిరగులుకొల్పియుంటిమి.

